మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంప్రదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 224 07 బుధవారం, ఫిబ్రవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-

## రేవంత్ అసభ్యపదజాలంపై

# కవిత ఆగ్రహం

### పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 6(మరో ఉదయం):**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా సీఎం వైఖరిపై మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్పై అసభ్య పదజాలం ప్రయోగించిన సీఎం రేవంత్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేయకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే, దళిత బిడ్డ బాల్క సుమన్పై కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబించిన విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఢిల్లీ రిమోట్ కంట్రోల్ పాలన రాచరిక వ్యవస్థను తలపిస్తోందన్నారు. సూర్యునిపై ఉమ్మేస్తే అది తిరిగి మీ మీదే పడుతుందన్న విషయం రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని కవిత వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

### గ్రూప్-1 లో మరో 60 పోస్టుల పెంపు
### 563కు పెరిగిన పోస్టుల సంఖ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 6(మరో ఉదయం):**

మిగతా 2 లో

## కేంద్రంలో వచ్చేది

# బిజెపి ప్రభుత్వమే

### కేంద్రంలో తిరిగి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వమే వస్తుందని ధీమా
### తెలంగాణ ప్రజలు కూడా కేంద్రంలో బీజేపీ, మోదీ రావాలని కోరుకుంటున్నారన్న ఈటల
### సంకీర్ణ ప్రభుత్వాల అవసరం లేకుండా చేసిన ఘనత ప్రధాని మోదీదే అన్న బీజేపీ నేత

**వరంగల్,ఫిబ్రవరి6(మరో ఉదయం):**

కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వమే వస్తుందని మాజీమంత్రి ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు నర్సంపేటలో ఈటల రాజేందర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏప్రిల్లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ సర్వసన్నద్ధమవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ ఈసారి కూడా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వానికే పట్టం కట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాట్లు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేశారన్నారు. ప్రపంచంలో భారతదేశానికి అత్యంత గుర్తింపు తెచ్చిన ఘనత మోదీదేనని చెప్పారు. రాష్ట్రంలో దళిత బంధు, బీసీ బంధుతో ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు దండుకొని గద్దెనెక్కిందని.. వాటిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఈటల రాజేందర్ అన్నారు.



## గతంలో మేము కేంద్రం ఒత్తిడికి

# తలొగ్గలే





2లో

### కృష్ణా ప్రాజెక్టుల కోసం మరో ఉద్యమం
### నల్లగొండ నుంచే మలి పోరాటం
### కేంద్రం చేతికి జుట్టు ఇచ్చిన కాంగ్రెస్
### మా నీళ్లు మాకే అని పోరాడిన చరిత్ర మనది
### 13న నల్లగొండలో భారీ బహిరంగ సభ
### పోరాటాలు మాకు కొత్త కాదని హెచ్చరిక
### కృష్ణాపరివాహక ప్రాంతాల ప్రతినిధులతో కెసిఆర్ సమావేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 6(మరో ఉదయం):**

## టీఎస్ ఈఏపీసెట్

# షెడ్యూలు విడుదల

### ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్
### 26 నుంచి ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులు స్వీకరణ
### మే 9 నుంచి 12 వరకు పరీక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి6(మరో ఉదయం)**

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా

# మాస్టర్ ప్లాన్

### 10నుంచి బండి సంజయ్ యాత్ర
### కేంద్రపథకాలను జనంలోకి తీసుకుని వెళ్లే లక్ష్యం
### కొండగట్టులో పూజల అనంతరం ప్రారంభం

**కరీంనగర్,ఫిబ్రవరి 6(మరో ఉదయం):**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఈనెల 10 నుంచి మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ప్రజాహితమే లక్ష్యంగా.. కేంద్ర అభివృద్ధి పథకాలను జనంలోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంపై తిరిగి కాషాయ జెండా ఎగరేయడమే అంతిమంగా ఈ యాత్ర కొనసాగనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల ను, వీలైనన్ని ఎక్కువ గ్రామాల్లో పాదయాత్ర చేసేలా రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగా కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించి మేడిపల్లి కేంద్రం నుండి బండి సంజయ్ తన యాత్రను ప్రారంభించనున్నారు ఈ యాత్ర తొలివిడతలో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో చేపట్టనున్నారు. సిరిసిల్ల జిల్లాలోని తంగళ్లల్లిలో తొలివిడత ముగింపు సభను నిర్వహించనున్నారు. తొలిదశలో మొత్తం 119 కి.మీల మేరకు యాత్ర చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో యాత్ర చేయడంతోపాటు అధిక సంఖ్యలో గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల, పట్టణాల అభివృద్ధి కి వెచ్చించిన నిధులను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు. మరోవైపు యాత్ర సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలు, మున్సిపాలిటీల మీదుగా యాత్ర చేసేలా రూట్ మ్యాప్ రూపొందిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే వరకు బండి సంజయ్ యాత్రను కొనసాగించేలా బీజేపీ నేతలు షెడ్యూల్ ను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు.



మిగతా 2 లో

## ఆరు గ్యారెంటీల కోసం

# అవస్థలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 6(మరో ఉదయం):**



కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలుప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమా వేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

## హఫీజ్పేట్ డివిజన్ లో పలు అభివృద్ధి పనుల కొరకు పత్రాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి అందజేశారు...

**శేరిలింగంపల్లి మరో ఉదయం న్యూస్:**

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ లో గల పలు సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ, రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, సప్తగిరి కాలనీ అభివృద్ధి కి శాయా శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియచేసారు, అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదే విధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకట్ యాదవ్, నందు, అర్జున్, శ్రీరాములు, నర్సింలు, శ్రీనివాస్, చెంచు రామయ్య,శ్రీధర్, వెంకటేష్, సురేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## దిష్టిబొమ్మ దగ్ధం
## సీఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి

**మరో ఉదయం జుక్కల్ ప్రతినిధి,నిజాంసాగర్ ,ఫిబ్రవరి 6,**

నిజాంసాగర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి జయ ప్రదీప్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వాక్యాలు చేసినందుకు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రిపై అనుషిత వ్యాఖ్యలు చేసినందుకు బాల్కా సుమన్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జయప్రదప్,జిల్లా ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు లోక్యా నాయక్,మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్,నాయకులు అనీష్,భూమా గౌడ్,భాస్కర్ రెడ్డి,ఆర్ కే,గోపి సింగ్,తదితరులు ఉన్నారు





## ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్యే శంకర్ ను పరిచయం చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 :**

బడుగు బలహీన వర్గాలకు చెందిన మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంచి లీడర్ అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురించి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు పరిచయం చేశారు. మంగళవారం ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వీర్లపల్లి శంకర్ వెళ్లారు. ఆయనతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారులు మల్లు రవి, సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి అదేవిధంగా జీవన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూసిన వెంటనే ఏఐసిసి అధినేత మల్లికార్జున కార్గే మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఓవర్ లోడ్ అంటూ చమత్కరించారు. అన్ని నియోజకవర్గాలు క్లీన్ స్వీప్ చేశారని ముఖ్యమంత్రిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పరిచయం సమయంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అత్యంత బలమైన మాస్ లీడర్ అంటూ ప్రశంసిస్తూ పరిచయం చేయడం విశేషం. తెలంగాణలో ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టి శ్రేణులకు మంచి ఉత్సాహాన్ని నింపిన లీడర్ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిచయం చేయడం అందరిని అలరించింది. ముఖ్యంగా మొదటి నుండి తెలంగాణలో గెలిచే పక్కా గ్యారెంటీ నియోజకవర్గం షాద్ నగర్ అనే ప్రశంసలు గతంలో కొంతమంది ఏఐసీసీ నాయకులు తదితరులు చెప్పడం దానిని నిలబెట్టుకోవడం పట్ల ప్రశంసల వర్షం కురిసింది. ఈ విషయమై ఎమ్మెల్యే శంకర్ ను మాట్లాడగా ఢిల్లీకి ముఖ్యమంత్రితో కలిసి వెళ్లడం జరిగిందని పార్లమెంటు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు సీనియర్ నేతలతో కలిసి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో పార్లమెంటు స్థానాన్ని ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో క్లీన్ స్విప్ చేయబోతుందని వీర్లపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి పార్టీలోకి రావడం కూడా మంచి పరిణామం అన్నారు.



మొదటిపేజీ తరువాయి

# గతంలో మేము కేంద్రం ఒత్తిడికి తలొగ్గలే

తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకునేలా కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు నష్టం వాటిల్లేలా.. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబికి అప్పగిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు.. ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే.. నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలది.. తెలంగాణ ఉద్యమ కారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబికి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో కృష్ణా బేసిన్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రముఖులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణా నదిపై ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించడం వల్ల రాష్ట్ర రైతాంగానికి తలెత్తే నష్టాలు పర్యవసానాలు పై చర్చ నిర్వహించారు. కృష్ణా ప్రాజెక్టులు నదీ జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడుకునేందుకు.. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేఖ వైఖరిపై చేపట్టవలసిన తదుపరి కార్యాచరణపై కేసీఆర్ నేతలందరికీ దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సాగునీరు తాగునీటి హక్కులకోసం పోరాడడమే కాకుండా.. 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కేఆర్ఎంబి పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణ కున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం వత్తిళ్ళను తట్టుకుంటూ పదేండ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేసారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. తద్వారా హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర్ఖపు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావలసిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎందాకనైనా పోరాడాల్సిందేనని కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఉన్నత స్థాయి సమావేశం తీర్మానించింది.ఈ క్రమంలో కృష్ణా ప్రాజెక్టుల కోసం పోరాటం చేయాలని మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ నెల 13న నల్గండలో భారీ బహిరంగ సభ నిర్వహించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ కు పోరాటం కొత్తకాదని, రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారంటూ గులాబీ నేతలు మండిపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం ఈ అంశానికి సంబంధించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చిన 10 ఏళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదని అన్నారు. ప్రాజెక్ట్‌లు మాకు అప్పగించాలని లేదంటే మేమే నోటిఫై చేస్తామని కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ నన్ను బెదిరించారు. కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో... నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా... తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను.. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని ఆనాడే చెప్పిన. నన్ను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీని కొత్త సీఎం ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. నన్ను ...నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు... నీ కంటే హేమాహేమీలనే ఎదుర్కొన్న చరిత్ర మాకున్నది.. రాష్ట్రాన్ని పదేళ్లు పదిలంగా కాపాడుకున్నం... దాన్ని పరాయి వాళ్ల పాలు చేస్తున్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఏనాడూ వెనక్కు పోడు... ఉడుత బెదిరింపులకు భయపడను... ముందు ముందు ఏందో చూద్దాం... తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసు అంటూ కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి ప్రాజెక్టుల మీద అవగాహన లేదని కేసీఆర్ సమావేశంలో అన్నారు. ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వాళ్లకు తెలియదన్నారు. రైతులకు నష్టం చేసేలా కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తున్నాం. కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతాం. మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులకు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత తెలంగాణ ఉద్యమ కారులదే. ప్రభుత్వం అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులకు గొడ్డలి పెట్టులా మారింది. కేఆర్ఎంబీకి సాగర్, శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించింది. ప్రాజెక్టులపై కేంద్రం పెత్తనం వస్తే మనం అడుక్కోవల్సి వస్తుంది. మన ప్రభుత్వం ఉండగా ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు. ఇప్పుడు అవగాహన లేక ప్రాజెక్టులను అప్పగించడానికి ఒప్పుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజా క్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతాం. కాంగ్రెస్ తీరుతో జరిగే నష్టాన్ని ప్రజలకు చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదు. ఈ నెల 13న నల్గొండలో భారీ నిరసన సభ నిర్వహించబోతున్నాం.. ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం. దానికి పెద్ద సంఖ్యలో తరలి రావాలి.. సభను సక్సస్ చేయాలి' అని ముఖ్యనేతలకు కేసీఆర్ వివరిస్తూ సంచలన ప్రకటన చేశారు.మొత్తానికి చూస్తే.. కేసీఆర్ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న గులాబీ బాస్ ఇప్పుడు జోరు పెంచారని గులాబీ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. 'సారు రంగంలోకి దిగారు.. ఇక కాస్కోండి' అంటూ సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ వీరాభిమానులు పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయ్. నీటి పంపకాల దగ్గర మొదలైన వివాదం.. వ్యక్తిగత విమర్శల దాకా వెళ్లింది. ఆఖరికి బూతులు తిట్టుకోవడం.. ఒకరిపై ఒకరు చెప్పులు చూపించుకుంటున్న పరిస్థితి. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఓ పదం వాడటంతో.. బీఆర్ఎస్ నేతలు మీడియా ముందుకొచ్చి చెలరేగిపోయారు. దీంతో వివాదం ఇంకాస్త ముదిరిపోయింది. సరిగ్గా ఇదే సమయంలో కేసీఆర్.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి తెలంగాణ భవన్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా.. అసెంబ్లీ ఫలితాల తర్వాత జరిగిన పరిణామాలు, రేవంత్ వ్యాఖ్యలపై.. భవిష్యత్ కార్యాచరణ గురించి ఇలా అన్ని విషయాలపై ప్రస్తావించారు. సుమారు రెండున్నర గంటలపాటు సాగిన ఈ సమావేశం ముగిసింది.

మొదటిపేజీ తరువాయి

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మాస్టర్ ప్లాన్

తొలిరోజు కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభమవుతుంది. అనంతరం కొండాపూర్, రంగాపూర్, భీమారం, మన్నేగూడ, బొమ్మెన, దూలూరు, సిరికొండ, కథలాపూర్ వరకు యాత్ర చేస్తారు. యాత్రలో భాగంగా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లే క్రమంలో వాహనంపై వెళతారు. గ్రామాల్లో మాత్రం పాదయాత్ర చేస్తూ ప్రజలతో మమేకమవుతారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సగటున 3 రోజుల చొప్పున యాత్ర చేసేలా రూట్ మ్యాప్ ఖరారు చేశారు. ఈరోజు కరీంనగర్ లోని పద్మశాలి సంఘం భవన్ లో యాత్ర ఏర్పాట్లపై బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణతోపాటు పార్లమెంట్ ప్రభారీ మీసాల చంద్రయ్య, కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావుసహా ఆయా జిల్లాల నుండి యాత్రకు సంబంధించి వివిధ విభాగాల బాధ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంతో తెలంగాణలో బీజేపీ రూపురేఖలే మారిపోయాయని, అదే తరహాలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టే యాత్రతో నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించబోతుందన్నారు.ప్రజా సంగ్రామ యాత్ర చేసిన ప్రతి చోటు బీజేపీ బలపడిందని, ఓటింగ్ శాతం కూడా పెరిగిందని బండి సంజయ్ చెప్పారు. తాజాగా చేపట్టే యాత్రతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ రూపు రేఖలే మారిపోతాయని, రాబోయే ఎన్నికల్లో ఎంపీ సీటుతోపాటు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పవనాలు వీస్తున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 17 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్టంలో 11 ఎంపీ స్థానాలు బీజేపీ గెలుచుకోవడం తథ్యమని జాతీయ మీడియా, సర్వే సంస్థల నివేదికలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

## శిల్పారంలో సంస్కృతి ముదాల్కర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన...

**శేర్లింగంపల్లి మరో ఉదయం న్యూస్:**

శిల్పారామం మాదాపూర్ లో నేషనల్ హ్యాండ్లూమ్ ఎక్స్పో గాంధీ బుణాకర్ మేళ సందర్భంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కుమారి సంస్కృతి ముదాల్కర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం , పుష్పాంజలి, బ్రహ్మాంజలి, అష్టపది, జతిస్వరం, మరకత మణిమయ మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. పవిక, అద్విత, మీనాక్షి, షణ్ముఖ ప్రియా, మమతా, శ్రేష్ఠ,శ్రవంతి, స్ఫూర్తి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ నాట్య గురువులు వాణి రమణ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను ఆశీర్వదించారు.



మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్ 1లో పోస్టుల సంఖ్యను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 60 పోస్టులు అదనంగా పెంచింది. గతంలో 503 పోస్టులకు టీఎస్పీయస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం తెలపడంతో ఆ సంఖ్య 563కు పెరిగింది. మొత్తం పోస్టులకు వీలైనంత త్వరలో నోటిఫికేషన్ ఇవ్వాలని తెలంగాణ సర్కార్ టీఎస్పీఎస్సీకి ఆదేశాలు జారీ చేసింది. కాగా గ్రూప్-1లో 19 విభాగాల్లో 503 పోస్టులను ఇంటర్వ్యూలు లేకుండానే భర్తీ చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రిలిమ్స్, మెయిన్స్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయాలని టీఎస్పీఎస్సీ అప్పట్లో నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు కూడా చేసి గతేడాది జూన్ 11న ప్రిలిమ్స్ రాత పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు దాదాపు 2.32లక్షల మంది అభ్యర్ధులు హాజరయ్యారు. అయితే అనూహ్యంగా పేపర్ లీకేజీకి వ్యవహారం బయటపడటంతో పెద్ద ఎత్తున దుమారం రేగింది. గ్రూప్ 1తో సహా పలు పరీక్షల పేపర్లు రాత పరీక్షకు ముందే వివిధ వ్యక్తుల చేతుల్లోకి చేరినట్లు సీబీఐ ఆధారాలతో సహా నిరూపించింది. దీంతో గ్రూప్ 1తోపాటు పలు పరీక్షలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆ తర్వాత హైకోర్టు ఆదేశాల మేరకు రెండో సారి గ్రూప్ 1 పరీక్షను టీఎస్పీయస్సీ నిర్వహించింది. ఆ పరీక్ష కూడా రద్దయిన విషయం తెలిసిందే. తాజాగా పెరిగిన పోస్టులతో కొత్తగా మరోమారు గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి, సజావుగా పరీక్షలను నిర్వహించాలని యోచిస్తోంది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రూప్-1 పోస్టుల సంఖ్య 563కి చేరాయి. 2022 ఏప్రిల్ లో 503 పోస్టులకు టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ సమయంలో 3,50,000 మంది దరఖాస్తు చేసుకున్నారు. 2022 అక్టోబర్‌లో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. 2,80,000 మంది హాజరయ్యారు. అయితే, ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలైనా.. పేపర్ లీకేజ్ కారణంగా ఆ పరీక్ష రద్దైంది. దాంతో 2023 జూన్‌లో మళ్లీ పరీక్షలు నిర్వహించారు. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా.. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పునిచ్చింది. మరోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించింది. కానీ, కోర్టులో ఇంత వరకు వాదనలు జరుగలేదు.

## సిఎం రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మన్నె జీవన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6 :**

పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగలింది. మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మన్నె జీవన్ రెడ్డి అనుహ్యంగా గులాబీ పార్టీకి గుడ్ చెప్పారు. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఆయన కాంగ్రెస్ గూటికీ చేరారు. ఢిల్లీలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ అధ్వర్యంలో మన్నె జీవన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఆయన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలో బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వెంకటేష్ నేతను కేసీ వేణుగోపాల్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,మల్లు రవి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి,చల్ల వంశీచంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ...

# ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్పల్లి మరో ఉదయం న్యూస్:**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నూతన క్యాంపు కార్యాలయంలో వాటర్ వర్క్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఇందులో ప్రధానంగా గతంలో ప్రారంభించిన నీటి పైప్ లైన్ల పనులు పర్యవేక్షణకు సంబంధించి త్వరగా పూర్తిచేయాలని అలాగే ఇంకా ఎక్కడైనా పెండింగ్లో పనులు ఉన్న ఎడల దానిని గుర్తించి వాటికి ఏమైనా నిధులు సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని నియోజకవర్గంలోని ఎక్కడా కూడా ఎటువంటి సమస్య రావడానికి వీల్లేదని.. అంతేకాకుండా రాబోయే ఎండాకాలం పరిగణలోకి తీసుకుని నీటి ఒత్తిడి పెంచాలని గట్టి ఆదేశాలు జారీ చేశారు... ఈ సందర్భంగా నియోజకవర్గ కార్పొరేటర్లు తమ పరిధిలో ఉన్న సమస్యలను తెలపగా దానికి సంబంధించి పనులు అధికారులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు.. ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, పగుడాల శిరీష బాబురావు, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి... మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావుఅన్ని విభాగాల ముఖ్య అధికారులు అధికారులు పాల్గొన్నారు...



# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం

**కూకట్పల్లి మరో ఉదయం న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బి ఆర్ ఎస్ మాజీ ఎం ఎల్ ఏ బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఊరేగించి, దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు బి ఆర్ ఎస్ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనం, ఇకముందు ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల చెప్పులు వారి నాయకుల మెడలో పడతాయని హెచ్చరించారు, మీడియా లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకోని పోలీస్ లు కేసు నమోదు చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం గౌడ్, బసంత్ రాజ్,ఎండి ఫయాజ్ , .గోపాల్, యాదయ్య, ఏకాంత్ గౌడ్ , రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :**

జార?ండ్ రాజధాని రాంచీలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ న్యాయ్ యాత్రలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు గ్యారంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచి అమలు చేస్తున్న తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి వివరించారు. లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్న తీరును రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

**మరో ఉదయం,జుక్కల్ ప్రతినిధి, ఫిబ్రవరి 6**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామనిజిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు.మహ్మద్ నగర్ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, గాయత్రి చక్కెర కర్మాగారం, యూరియా ఎరువుల గోధాంను తనిఖీ చేశారు అనంతరం ఎరువులు నిల్వ ఉన్న నిల్వ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..ఆధార్ కార్డు తీసుకుని వచ్చిన రైతులకు ఈపిఓఎస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. ఎరువుల దుకాణదారులు అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్,ఏఈవో మధుసూదన్.తదితరులు ఉన్నారు.



# బాల్క సుమన్ ను బట్టలూడదీసి కొడతాం

ఏం చేసి ఎంపీ, ఎమ్మెల్యే
అయ్యావో మాకు తెలుసు
తెలంగాణకు బూతు నేర్పిన
నేత కేసిఆర్
వైయస్ జగన్ ను ఇంటికి పిలిచి
రాయలసీమకు నీరు
ఇచ్చిన రండ కేసీఆర్
నల్లమల గడ్డపై పుట్టిన
పులిబిడ్డ రేవంత్ రెడ్డి
బావ బామ్మర్దులకు సిగ్గు, లజ్జ లేదు
ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర
కోఆర్డినేటర్ పి. రఘు ధ్వజం
షాద్ నగర్ లో
మీడియా సమావేశం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6**

తెలంగాణ నల్లమల్ల గడ్డపై పుట్టిన పులిబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రజా పాలన పేరుతో రాష్ట్ర ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను కనిపిస్తే బట్టలూడదీసి కొడతామని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ "పి. రఘు" హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, పట్టణ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, యువ నాయకులు ముబారక్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు మహబూబ్, సయ్యద్ ఖదీర్, ఉపసర్పంచ్ సీతారాం, జాంగారి రవి, రాజు నాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘు మీడియాతో మాట్లాడుతూ.. అతను బాల్క సుమన్ కాదు "బాడకవ్" సుమన్ అంటూ తీవ్రంగా గద్దించారు. బాల్క సుమన్ ఏం చేసి ఎమ్మెల్యే, ఎంపీ అయ్యాడో ఎలా అక్రమ ఆస్తులు సంపాదించాడో మొత్తం చిట్టా బయటపెడతామని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సాగు నీటి పేరిట జీవో నెంబర్ 203తో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో కుమ్మక్కై వైఎస్ జగన్ హైదరాబాద్ లో సమావేశమై 8 టిఎంసిల నీరు తీసుకుపోయి దానికి బాధ్యుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణకు బూతు మాటలు, పదాలు నేర్పించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ ఒక్కడే తెచ్చినట్టు దొరల గడికి చెప్పులు మోస్తున్న బాల్క సుమన్ ముందు నిజమైన ఉద్యమకారులు 1200 మంది ప్రాణాలర్పిస్తే కనిపించట్లేదా అని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు హరీష్ రావు కవిత కేటీఆర్ జోగినిపల్లి సంతోష్ తదితరులను ఉద్యమకారుల హోదాలో అధికారం కట్టబెట్టి తెలంగాణ ప్రజల సొత్తును దోచుకున్న దొంగలు కారా అని ప్రశ్నించారు. పదో తరగతి పరీక్ష పేపర్లు కూడా అమ్ముకున్న దరిద్రులు టిఆర్ఎస్ నాయకులు కాదా అని ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగుల పొట్ట కొట్టి పేపర్ లీకేజీ చేసిన ఘనులు కేటీఆర్ కవిత అని అన్నారు. ప్రజలకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎవరికి కలవకుండా నిత్యం ఫామ్ హౌస్ లో కాలక్షేపం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన కేసీఆర్ నిజమైన రండ అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా కాకుండానే బావ బామ్మర్దులు హరీష్ రావు కేటీఆర్ లు తమ అక్కసు ప్రభుత్వంపై వెల్లబోసుకుంటున్నారని అన్నారు. బావబామ్మర్దులకు సిగ్గు లజ్జ లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై నిత్యం తప్పుడు ప్రచారం చేయడమే వీరి పని అయిందని అన్నారు. తెలంగాణ సొత్తు దోచుకుని అధికారాన్ని కుటుంబానికి కట్టబెట్టిన కేసీఆర్ ను తప్పకుండా రండ అంటామని హెచ్చరించారు అదేవిధంగా తెలంగాణ ధర్నా చౌక్ ను ఎత్తివేసిన ఉన్మాది కేసీఆర్ అని అన్నారు. ఇది బాల్క సుమన్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బాల్క సుమన్ తెలంగాణలో బయటికి వస్తే బట్టలు ఊడదీసి కొడతామని తీవ్రంగా హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక తెలంగాణలో ప్రజలకు ఉద్యోగులకు కర్షకులకు కార్మికులకు అందరికీ స్వేచ్ఛ లభించింది అని అన్నారు. రండ అనే పదం గతంలో ముఖ్యమంత్రికి కేసిఆర్ వాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఉద్దేశించి రాష్ట్రానికి నిధులు తేలేని రండ అని విమర్శించారని, ఆయన మాట్లాడితే పొగడ్త ఇతరులు మాట్లాడితే విమర్శ ఎలా అవుతుందని రఘు ప్రశ్నించారు. దొరల గడికి ఊడిగం చేస్తూ వారు పెట్టిన ఎంగిలి కూడు తిని అడ్డంగా బలిసిన బాల్క సుమన్ ఒకసారి తన మొఖం అద్దంలో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. సుమన్ కు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్స్ కేటీఆర్ ఎందుకు ఇచ్చారో అందరికీ తెలుసు అని బాల్క సుమన్ రియల్ లైఫ్ గురించి కథలు కథలుగా చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. బాల్క సుమన్ ను తెలంగాణలో తరిమికొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణకు ఒకటవ తారీకు ఉద్యోగస్తులకు జీతాలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీజీ అని రాష్ట్రాన్ని సంబోధించి ప్రభుత్వం వచ్చాక ఎందుకు టీఎస్ పెట్టారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ లో టీఎస్ తెలంగాణ సమితి అనే విధంగా అర్థం వచ్చేట్టు స్వార్థం కోసం టీజీ పెట్టలేదని అన్నారు. అమరుల స్వప్నం సాకారం అయినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి టిజీ పెట్టారని అన్నారు. గత పది సంవత్సరాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యుల సంకనాకిన బాల్క సుమన్ జర భద్రంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో రాజు నాయక్ సతీష్ హరినాథ్ రెడ్డి ప్రవీణ్ బచ్చలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి ఉన్నట్టా లేక ఇందిరమ్మ వస్తున్నట్టా






**అలంపూర్ మరో ఉదయం న్యూస్:**

ఇంటి స్థలం ఉన్న పేదల గృహ నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇంతలో ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తామని హామీ ఇచ్చి విడుదల చేసిన జీవోలు అమలుతాయా? లేదా గృహలక్ష్మి పథకం ఏమవుతుందని ఆశ ఊహలైన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

**(నెరవేరని సొంతింటి కల)**

బిఆర్ఎస్ హయాంలో రెండు పడక గదుల ఇల్లు మంజూరు ప్రతిపాదనలు ముందుకు సాగక ఆశ్రయం లేని కుటుంబాలు అవస్థలు పడ్డాయి. అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చొరవచూపి ఇళ్ల నిర్మాణాలకు ప్రయత్నించినా అడ్డంకులు ఎదురయ్యాయి. మండల కేంద్రంలో తప్ప అన్ని గ్రామాల్లో గృహాలు నిర్మించలేకపోయారు. నిర్మించిన ఇల్లు తక్కువగా, దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం విధానాన్ని మార్చుకుంది. ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షలు మంజూరు చేయనట్లు ప్రకటించింది. నిర్మాణాలకు అనుకూలంగా మూడు విడతల్లో ఇవ్వాలని భావించింది. ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, జనరల్ కేటగిరీలకు 20 శాతం, బీసీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వు చేస్తూ అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు ఆగస్టులో దరఖాస్తులు స్వీకరించింది. గ్రామాల వారిగా వందల సంఖ్యలో దరఖాస్తుల అందాయి. అధికారులు వాటిని 20 రోజులపాటు పరిశీలించి మొదట విడత ఆధ్వర్యంలో గుర్తించారు. పనులు ప్రారంభించలోగా ఎన్నికల రావడం, ప్రభుత్వం మార్పుతో గృహలక్ష్మి పథకం అమలవుతుందా? లేదా తెలియని పరిస్థితి ఉందని లబ్ధిదారులు అంటున్నారు.

**(ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు)**

ఇల్లు లేని వారికి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో ఒకటిగా కాంగ్రెస్ ప్రకటించింది. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో గృహలక్ష్మి పథకం ఉంటుందా? ఉండదా? అనే ప్రశ్న లబ్ధిదారుల్లో మొదలైంది. ఇంటి స్థలము ఉన్నవారికి కూడా లబ్ధిదారుగా గుర్తించి నేరుగా రూ. 5 లక్షల మంజూరు చేస్తే ఇందిరమ్మ ఇళ్ల కల సాకారం అవుతుందని ఆశిస్తున్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికీ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చేయూత పథకంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తుంది. మిగతా పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. అప్పటివరకు గృహలక్ష్మి పథకం పై స్పష్టత వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

# మరోసారి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించండి





ఇంటింటికి మోడీ
పథకాలను తీసుకెళ్లండి
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి
"గావ్ ఛలో-ఘర్ ఛలో"
కార్యక్రమాన్ని విజయవంతం
చేయండి
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు
అందె బాబయ్య పిలుపు
షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య
నాయకుల సమావేశంలో పాల్గొన్న
నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్యలు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించి ఎబి కాంప్లెక్స్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్ అధ్యక్షతన షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య వెంకటేష్ గుప్త, వంశీ కృష్ణ, మోటే శ్రీనివాస్, అసెంబ్లీ విస్తారక్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న "గావ్ ఛలో-ఘర్ ఛలో" కార్యక్రమం లో భాగంగా గత పదేళ్లలో మోడీ దేశంలోని నిరుపేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామాలలో ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు.దేశ అభివృద్ధి, పేదల అభివృద్ధి, రైతుల సాధికారత బిజెపి తోనే సాధ్యమని, కాబట్టి మరోసారి మోడీ గారి గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. మోడీ ప్రభుత్వం జాతీయ రహదారులు, రైల్వే కనెక్టివిటీ, వందే భారత్ రైళ్లు ఇలా తెలంగాణా లో అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు. మరో సారి అవకాశం ఇస్తే రాబోయే ఇదేళ్లలో వెయ్యి సంవత్సరాలకు గుర్తుండిపోయే పాలనను అధిస్తానని మాట్లాడిన మోడీ గ్యారంటీని గుర్తుచేసారు.మరియు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 20న ప్రారంభమయ్యే నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, నల్గొండ పార్లమెంట్ల క్లస్టర్ యాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ గత పదేళ్లలో మోడీ గారి నాయకత్వంలో దేశం లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అన్నారు. గత ఎన్నికల్లో తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లను గెలిపిస్తేనే, తెలంగాణ అభివృద్ధి పనులకు 9లక్షల కోట్ల పై చిలుకు మోడీ ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఈసారి 10 కి పైగా గెలిపించాలని అన్నారు.దేశం అభివృద్ధి మోడీ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ సమావేశంలోమండల అధ్యక్షులు దొడల వెంకటేష్ యాదవ్, బోయ కురుమయ్య, కొమరబండ శ్రీశైలం ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు వివిధ మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు....

మరో ఉదయం

# సినిమా వార్తలు

## శరవేగంగా తండేల్ చిత్రీకరణ

చందూ మొండేటి దర్శకత్వంలో అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా 'తండేల్' సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అతను, నాగ చైతన్య ఇంతకు ముందు రెండు సినిమాలు కలిపి చేశారు, ఇప్పుడు ఇది మూడో సినిమా. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర యూనిట్ కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్టుగా ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ షెడ్యూల్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి, ఇతర తారాగణంపై సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలని చిత్రీకకరీంచారు. అలాగే ఈ సినిమా వర్కింగ్ స్టిల్స్ ని కూడా చిత్ర నిర్వాహకులు విడుదల చేశారు. దర్శకుడు



చందూ మొండేటి ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ 'తండేల్' కథని తయారు చేసారు. అందుకనే ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్ గా తీస్తున్నట్టుగా చెపుతున్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం సుందరమైన, సహజసిద్ధమైన లోకేషన్స్ లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు అని చెప్పారు. ఇప్పటికే విడుదలైన 'తండేల్' ప్రమోషనల్ కంటెంట్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఎసెన్స్ అఫ్ 'తండేల్' గ్లింప్స్ ఈ సినిమా ఎలా వుండబోతోంది అనే విషయాన్ని చూచాయిగా చెప్పడమే కాకుండా, ఈ సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగ చైతన్య నటిస్తుండగా, అతని మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయి పల్లవి కనిపిస్తోంది. నాగ చైతన్య ఇందులో తన పాత్ర కోసం కంప్లీట్ గా మేక్ఓవర్ అయ్యారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం, నేపధ్య సంగీతం అందిస్తుండగా, షామ్‌దత్ కెమెరామ్యాన్ గా పని చేస్తున్నారు.

## టీచర్ పాత్రలో జ్యోతిక



జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్‌వై.గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్.ప్రకాశ్, ఎస్ఆర్.ప్రభు నిర్మించిన తమిళ చిత్రం 'రాక్షసి'. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం చక్కటి ఆదరణ పొందింది. తాజాగా ఈ చిత్రం తెలుగులో 'అమ్మ ఒడి' టైటిల్‌తో విడుదల అవుతున్నది. వడ్డి రామానుజం, వ్లలెం శేషారెడ్డి నిర్మాతలు. సోమవారం ట్రైలర్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే టీచర్‌గా జ్యోతిక నటించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేవారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేస్తున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేలా ఉంది. నాగినీడు హరీశ్ పేరడి, పూర్ణిమ భాగ్యరాజ్, సత్యన్ ముఖ్య పాత్రలు పోషించారు. డబ్బింగ్, సెన్సార్ అనం తరం రిలీజ్ డేట్‌ను ప్రకటి స్తామని ఎ ౦ క ౦ స తెలిపారు.



## యానిమల్ చిత్రంపై ఆగని విమర్శల దుమారం

### జావేద్ అక్తర్....కిరణ్ రావులకు

### వంగా ఘాటు సమాధానం


'అర్జున్ రెడ్డి' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్నారు సందీప్‌రెడ్డి వంగా. అదే చిత్రాన్ని బాలీవుడ్‌లో కబీర్ సింగ్' టైటిల్‌తో తెరకెక్కించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా 'యానిమల్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకొని మరో మెట్టు ఎక్కారు. అయితే ఈ చిత్రం ఎంతగా సక్సెస్ అయిందో అంతే విమర్శలు ఎదుర్కొంది. పలు సినీ సెలబ్రిటీలు యానిమల్ చిత్రాన్ని, చిత్ర దర్శకుడిని విమర్శిస్తూ మాట్లాడారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ కూడా ఈ చిత్రం విడుదలైన కొన్ని రోజులకు ఈ సన్నివేశంపై పరోక్షంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలు సమాజానికి ప్రమాదకరమన్నారు. దీనిపై సందీప్ ఓ ఇంగ్లిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించారు. 'మీర్జాపుర్' సిరీస్‌లో ఎన్నో అభ్యంతరకరమైన పదాలున్నాయి. ఆ సినిమాను నిర్మించిన ఫర్హాన్ అక్తర్‌కు సలహా ఇవ్వమనండి. ప్రపంచంలో ఉన్న అసభ్య పదాలన్నీ ఈ చిత్రంలోనే ఉన్నాయి. నేను దాన్ని పూర్తిగా చూడలేదు. ప్రకటనల్లో వచ్చిన సీన్స్ చూసే వాంతి వచ్చిన ఫీలింగ్ కలిగింది. ముందు తన కుమారుడు నిర్మించే వాటిపై జావేద్‌ను శ్రద్ధపెట్టమనండి' అని ఘాటుగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా చర్చ జరిగింది. ఇటీవల ఓ వేదికపై ఆమిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు కూడా పేరు చెప్పకుండా సందీప్‌రెడ్డి వంగాను విమర్శించారంటూ బాలీవుడ్‌లో వార్తలొచ్చాయి. దీనిపై సందీప్ పేరు ప్రస్తావన లేకుండా కిరణ్‌రావుకు కౌంటర్ ఇచ్చారు. నా సినిమాపై కామెంట్ చేసే ముందు మీ భర్త నటించిన 'దిల్' సినిమా ఓ సారి చూడండి' అని సమాధానమిచ్చారు. దీనిపై కిరణ్ రావు తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. 'నేను ప్రత్యేకించి సందీప్ చిత్రాల గురించి మాట్లాడలేదు. కొన్ని సినిమాల్లో స్త్రీలను కించపరిచేలా సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని అన్నాను. ఇదే విషయం నేను గతంలోనూ చాలా వేదికలపై మాట్లాడాను. నేను తన సినిమాల గురించే మాట్లాడుతున్నానని ఎందుకు ఊహించుకున్నారో నాకు తెలియదు. మీరు ఈ విషయం ఆయన్నే అడిగి తెలుసుకోండి' అని అన్నారు.



## రజనీకాంత్ లాల్‌సలామ్ ట్రైలర్ విడుదల

సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ చిత్రానికి చెందిన తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విష్ణు విశాల్, విక్రాంత్ ఈ ఫిల్మ్‌లో హీరో పాత్రలను పోషిస్తున్నారు. తలైవా రజినీకాంత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. రజినీ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతోంది. స్పోర్ట్స్ కథాంశంతో తీసిన ఈ చిత్రాన్ని వాస్తవానికి పొంగల్ పండుగకు రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదావేశారు. మతం, రాజకీయం, క్రికెట్ డ్రామాతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ ఫిల్మ్‌లో విక్రాంత్, విష్ణు విశాల్ క్రికెటర్లు. ట్రైలర్‌లో ఓ దశలో లెజెండరీ క్రికెటర్ కపిల్‌దేవ్ కూడా కనిపిస్తారు. లైకా ప్రొడక్సన్ ఈ చిత్రాన్ని నిర్మించింది. సుభాస్కరన్ దీన్ని ప్రజెంట్ చేశారు. మొయిద్దీన్ భాయ్ పాత్రలో రజినీకాంత్ నటిస్తున్నారు. క్రికెట్, ఫ్రెండ్‌షిప్ ప్రధాన కథాంశంగా సాగనున్నది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ ఈ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అయితే ఈ సినిమాను తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నారు. ముంబై, చెన్నై, పుదుచ్చరిల్లో ఎక్కువ భాగాన్ని షూట్ చేశారు. నా కూతురు ఐశ్వర్య ప్రతిభ ఏంటో నాకు తెలుసు. అందుకే ఇలాంటి కథను ఎంపిక చేసుకున్నందుకు నేను ఆశ్చర్యపోలేదని రజనీకాంత్ అన్నారు. వాస్తవ సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఈ కథను వినేందుకు గంట సమయం కావాలని ఐశ్వర్య నన్ను అడగడంతో కాదనలేకపోయా. ఈ సినిమా జాతీయ అవార్డులను అందుకుంటుందంటూ కథ చెప్పడం మొదలు పెట్టింది. వెంటనే నేను వినకూడదని నిర్ణయించుకున్నా. ఎందుకంటే అవార్డుల కోసమే సినిమాలు చేయకూడదు. అలాగని నేను వాటికి వ్యతిరేకిని కాదు. ఆర్థికంగా కూడా మంచి ప్రతిఫలం ఉండాలనుకున్నాను' అని అన్నారు.

## నాకు నచ్చిన గెటప్‌లో కనిపిస్తా




'ఈగల్' సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో నాకు విపరీతంగా నచ్చిన గెట్‌పలో కనిపిస్తాను' అని రవితేజ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. అనుపమా పరమేశ్వరన్, కావ్యాథాపర్ హీరోయిన్లు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఫిబ్రవరి 9న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. రవితేజ మాట్లాడుతూ 'ఈగల్'లో నా పాత్ర కోసం మేకోవర్ అవ్వడానికి మూడు నెలలు పట్టింది. నాకు చాలా బాగా నచ్చింది. అనుపమ పాత్రే 'ఈగల్' సినిమాను నడిపిస్తుంది. కావ్య లవ్లీ క్యారెక్టర్ చేశారు. మా దర్శకుడు కార్తీక్‌కు చాలా స్పష్టత ఉంది. సినిమాను ఎక్స్‌ట్రార్డినరీగా తీశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటిది. ఈ బేనర్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే. నవదీ?పకు ఈ సినిమాతో నటుడిగా మంచి పేరు వస్తుంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈగల్' స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ÷-లక్లైమాక్స్ అద్భుతంగా ఉంటుంది. నాకు అవకాశం ఇచ్చిన రవితేజకు ధన్యవాదాలు. ఇందులో నటీనటుల కాంబినేషన్ కూడా కొత్తగా ప్రయత్నించాం' అన్నారు. విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'కార్తిక్‌తో మరో సినిమా చేస్తున్నాం. మంచి సందేశం ఉన్న చిత్రమిది' అన్నారు. అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. 'ఈగల్'లో నాకు అద్భుతమైన పాత్ర ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. రవితేజతో మరిన్ని సినిమాల్లో నటించాలనుంది' అని చెప్పారు. సరికొత్త ప్రేమకథా చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని కావ్యాథాపర్ తెలిపారు. రవితేజ అన్నయ్యతో పనిచేయడం ఆనందాన్నిచ్చిందని నవదీప్ తెలిపారు.

Edited,printed,published and Owned by sredharPrinted at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com